


# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 06 | సంచిక 349 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 15, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కదం తొక్కిన కాంగ్రెస్





- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఘనవిజయం దక్కించుకుంది
- సీఎం రేవంత్ విజయం రెట్టించిన విశ్వాసం
- ఎన్నికల వ్యూహరచనల్లో సఫలీకృతులైన సీఎం రేవంత్ డిప్యూటీ సీఎం బట్టి
- నైతికంగా మేమే విజయం సాధించాం మాజీ మంత్రి కేటీఆర్
- తెలంగాణలో ప్రభుత్వానికి ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీయే
- ఎన్నికలప్పుడే హెూరాహెూరి పోరు
- మెట్రో అభివృద్ధికి కృషి చేస్తాం సీఎం రేవంత్ రెడ్డి
- జూబ్లీహిల్స్ ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉంటా ఎమ్మెల్యే నవీన్ యాదవ్
- కాంగ్రెస్ గెలుపులో స్పష్టంగా తేలిన హైడ్రా ప్రభావం : డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రచారాలతో హెూరెత్తించిన జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు ప్రభుత్వానికి అనుకూలంగా రావడం శుభ పరిణామం అని డాక్టర్ బరిగెల శివ అన్నారు. శుక్రవారం విడుదలైన ఎన్నికల కౌంటింగ్ ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం బీఆర్ఎస్ పార్టీ కట్టుదిట్టమైన పోటీని ఇవ్వడం శుభ పరిణామంగా భావించాలన్నారు. ఎన్నికల ప్రచార వేడిలో పోటాపోటీగా పోరులో నిలిచిన అభ్యర్థులతో పాటు పార్టీల నేతలు విమర్శలు ప్రతివిమర్శలు చేసుకున్నప్పటికినీ అంతిమ ఫలితం కోసం అందరు ధీమా వ్యక్తం చేయగా చివరకు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది అన్నారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలోని ప్రజలు ఎక్కువ శాతం ఓటింగులో పాల్గొనకపోవడం ఒక రకంగా నిరాశను కనపరిచినప్పటికినీ ప్రభుత్వం ప్రతిపక్షం భారీ ఓట్లను సాధించడం ఇరు పార్టీల గొప్పతనంలో భావించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తుండగా పార్లమెంటు ఎన్నికలలో ఎనిమిది స్థానాలను కైవసం చేసుకున్న బిజెపి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ బందోబస్తు పర్యవేక్షించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఐపీఎస్

హైదరాబాద్, డిసెంబర్ 8 (జై భీమ్ న్యూస్)

డిసెంబర్ 8, 9 తేదీల్లో మీరాన్‌పేటలో జరుగనున్న తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను పురస్కరించుకొని రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ బందోబస్తు ఏర్పాట్ల గురించి. ఈ ఏర్పాట్లను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ శనివారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించిన పార్కింగ్ స్థలం, హెలిపాడ్ ప్రదేశం, మీటింగ్ వేదికలను వరుసగా పరిశీలించిన సీపీ, అక్కడి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా రాకపోకల వ్యవస్థపై అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. సమ్మిట్‌కు విచ్చేసే ముఖ్య అతిథులు, జాతీయ-అంతర్జాతీయ ప్రతినిధుల కోసం నిరంతర పర్యవేక్షణ, పటిష్ట భద్రత అవసరమని అధికారులకు స్పష్టం చేశారు. సీపీ సుధీర్‌బాబు పర్యటనలో డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి ఐపీఎస్, డీసీపీ ఎస్బీ జి. నరసింహారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించేలా ప్రత్యేక మార్గాలు, పార్కింగ్ ప్లాన్, సీసీటీవీ పర్యవేక్షణ వంటి అంశాలను మరింత బలపరచాలని సీపీ ఆదేశించారు. సమ్మిట్ రెండు రోజులూ భద్రత మరియు ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి లోపం లేకుండా కఠినమైన పర్యవేక్షణ కొనసాగుతుందని రాచకొండ పోలీసులు వెల్లడించారు.

## కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం

- బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- దేశం పట్ల ఆ పార్టీకి విజన్ లేదు
- విధ్వంస రాజకీయాలను నమ్ముకున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ పేరుతో ఎన్నికల సంఘంపై ఫిర్యాదులు
- బీహార్ తరవాత ఇప్పుడు తమ దృష్టి ఇక బెంగాల్‌పైనే



బిజెపి కార్యక్రమంలో విజయోత్సాహంలో ప్రధాని మోడీ

3

## 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- శాఖల వారీగా పాల పాలసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఏర్పాట్లు, పాలసీ రూపకల్పనపై రేవంత్ సమీక్ష

2





## డిఫెన్సివ్ డ్రైవింగ్ మన తారక మంత్రం కావాలి

అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కదం తొక్కిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

అత్యంత దారుణమైన ఓటమిని చవిచూసిందన్నారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రతిపక్షం ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీయేనని తేలిపోయిందన్నారు. ముమ్మాటికి ఇట్టి విజయం వెనకాల సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన విశ్వాసాన్ని జూబ్లీహిల్స్ ప్రజలు బలపరిచారని తెలియజేయడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అదే తరహాలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తనదైన శైలిలో జూబ్లీహిల్స్ ప్రజల్ని ఆకర్షించగలడంతోపాటు అభివృద్ధికి సంబంధించి స్పష్టమైన హామీని క్లారిటీని ఇవ్వడంతో ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలపై బలమైన విశ్వాసాన్ని ప్రకటించి ఓట్లు వేసి గెలిపించారన్నారు. మరోవైపు ప్రతిపక్షం జూబ్లీహిల్స్ ఎన్నికలు సజావుగా సాగలేదని ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్ ముందు పెట్టినామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పత్రికా సమావేశంలో తెలపడం ఎన్నికల విధానంలో పలు మార్పులు జరగాల్సి ఉందని తెలంగాణ ప్రజలకు జూబ్లీహిల్స్ ఎన్నికల ద్వారా గుర్తు చేశారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పై అపారమైన అభిమానాన్ని గౌరవాన్ని చాటుకున్నారని ఓటమి నిరాశను మిగిల్చినప్పటికినీ నిరుత్సాహపడకుండా ముందుకు సాగుతామని ప్రజల తరఫున ప్రభుత్వంతో పోరాడడానికి ఎక్కడ వెనకాల బొమని ప్రజల అభివృద్ధికి కట్టుబడి పోరాటాలతో ముందుకు సాగడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రజలకు తెలియజేశారన్నారు. ఫలితాల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల విజయంపై ప్రజలు చూపించిన అభిమానాన్ని కొనియాడుతూ నవీన్ యాదవ్ గెలుపుతో జూబ్లీహిల్స్ లో ప్రభుత్వం తరఫున మెరుగైన అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మెట్రో సేవలను విస్తృత పరచడం కోసం ప్రభుత్వం తరఫున తప్పకుండా చొరవ చూపుతామని ఎన్నికల అప్పుడు మాత్రమే హోరాహోరీ పోటీతోపాటు ఆటుపోటులతో కూడిన విమర్శ ప్రతివిమర్శలు ఉంటాయి గాని ఎన్నికల అనంతరం 'అందరూ కలిసికట్టుగా ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించడం అభినందనీయమన్నారు. రాష్టంలో ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితుల పరిణామాలను బట్టి అభివృద్ధిని ప్రణాళిక బద్ధంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలు పూనుకుంటుండడం ప్రజాభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లుగా ఉందన్నారు. నూతనంగా గెలిచిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు అభినందనలు తెలియజేస్తూ జూబ్లీహిల్స్ ప్రజల అభివృద్ధికి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ రాజకీయ భవిష్యత్తు



నిర్మాణాన్ని బలపరుచుకోవాలని సూచించారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ హవా ఇలాగే కొనసాగడం కోసం తీవ్రంగా శ్రమించాల్సి ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కష్టపడి పనిచేస్తున్నాడని ప్రజలు గుర్తిస్తున్నప్పటికినీ కిందిస్థాయి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండలేరని పలు విమర్శలు వస్తుండడం ప్రభుత్వం గమనించాలన్నారు. సీఎం డిప్యూటీ సీఎంలు పకడ్బందీ వ్యూహరచనతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు 98,898 ఓట్లు రాగా భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74 వేల 259 ఓట్లు వచ్చాయని బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 17,061 ఓట్లు వచ్చాయని వీటి ద్వారా ఆయా పార్టీలు బలబలాలను నిరూపించుకోగా ప్రభుత్వ పక్షం బలపడినట్లుగా ఎన్నికల ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారని అన్నారు. దీన్ని బట్టి చూస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ పార్టీ కాంగ్రెస్‌కు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌కు హోరాహోరి పోరు తప్పదని గుర్తు చేశారు. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 2023 ఎన్నికల ఫలితాల్లో ఓటమి అనంతరం రాష్ట్రమంతా సమీక్ష నిర్వహించుకున్నారని వాటి మూలంగానే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బలపడుతుందని గుర్తు చేశారు. జోరు మీదున్న కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీ ఎంతవరకు నిలువరించగలుగుతుందో రానున్న ఎన్నికల్లో ప్రజల విశ్వాసం ఎటువైపు మొగ్గు చూపుతుందో ఎవరిని బలపరుస్తుందో వేచి చూడాలన్నారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ విధివిధానాలు తప్పకుండా మార్పు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాతో పాటు ఎన్నికల ప్రక్రియలో స్వల్ప లోపాలు జరిగినట్లుగా ఆధారాలతో సహా బయటకు వచ్చినప్పుడు ప్రజలు వాటిపై తప్పకుండా అనుమానాలు వ్యక్తపరిచే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఎన్నికల వాతావరణాన్ని చాలా సునాయాసంగా తీసుకున్నారని పెద్దగా ఆడంబరాలు ఆర్భాటాలు ఏమాత్రం పాటించలేదని ఎన్నికల్లో పోలింగ్ ఓట్ల శాతాన్ని గమనిస్తే అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ నుండి అధికమైన అభివృద్ధిని కోరుకుంటున్నారని నిరుద్యోగులు నిరుత్సాహంలో ఉన్న మాటకి వాస్తవమని నిరుద్యోగులను సంతృప్తి పరిస్తే తప్ప ప్రభుత్వానికి అధికమైన విశ్వాసం లభించదని గుర్తు చేస్తూ అన్ని వర్గాల ప్రజల్ని అభివృద్ధి చేసే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చూపిస్తున్న కృషి పట్టుదల అందరు నాయకులు పాటిస్తూ నియోజకవర్గాలను బలపరుచుకుంటూ అభివృద్ధి పరుచుకుంటూ ముందుకు సాగాలని కోరారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల విజయంలో హైడ్రా ప్రభావం కొట్టొచ్చినట్టుగా కనిపించింది అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం తలపెట్టే మంచి పనుల్లో సత్ఫలితాలను తప్పకుండా ఆశించగలమని హైడ్రా మరొక్కసారి నిరూపించింది అన్నారు.

## డిఫెన్సివ్ డ్రైవింగ్ మన తారక మంత్రం కావాలి

**అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి**



**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి ఎల్బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, పలువురు ఐజీలు, డీసీపీలు హాజరయ్యారు. డీజీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రాష్ట్రంలో ప్రాణనష్టం కలిగించే ప్రధాన కారణమైపోయాయని, సంవత్సరానికి రాష్ట్రంలో 800 హత్యలు జరిగితే, రోడ్డు ప్రమాదాల్లో వాటికంటే 10 రెట్లు ఎక్కువ ప్రాణాలు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైవింగ్‌లో పరిసరాలను గమనిస్తూ, ముందస్తుగా ప్రమాదాలను తప్పించుకునే విధానమే డిఫెన్సివ్ డ్రైవింగ్ అని పేర్కొన్నారు. ప్రజలు హెల్మెట్ పెట్టుకోవడం మాత్రమే కాకుండా, బకల్ పెట్టుకోవడం, వెనక కూర్చున్నవారు కూడా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని చెప్పారు. కారులో సీట్ బెల్ట్ లేకుంటే ఎయిర్ బ్యాగ్ కూడా పనిచేయకపోవచ్చని హెచ్చరించారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని గుర్తు చేసిన డీజీపీ, రోడ్డు నిబంధనలు పాటించడం మాత్రమే కాకుండా, కామన్ సెన్స్‌తో డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. కుటుంబ పెద్ద ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం ఆధారం కోల్పోతుందని, పిల్లలు మరణిస్తే ఆ బాధ జీవితాంతం మిగిలిపోతుందని భావోద్వేగంగా సూచించారు. పోలీస్ కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం 4.5 లక్షల రోడ్డు ప్రమాదాలు, 1.7 లక్షల మరణాలు జరుగుతున్నాయని చెప్పారు. హెల్మెట్ లేకుండా, ఫోన్ చూస్తూ డ్రైవింగ్ చేసే వారిపై ప్రత్యేక బృందాలు, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాద బాధితులను రక్షించే వారికి "గుడ్ సమారిటన్" పేరుతో సత్కారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు బాబు మోహన్, కోట శ్రీనివాసరావు, శర్వానంద్, ఆది సాయికుమార్, గాయకుడు నాగూర్ బాబు, గాయని మోహన భోగరాజు, దర్శకుడు బుచ్చి బాబు, డాక్టర్ రాఘవ దత్ పాల్గొన్నారు. ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన బాధను బాబు మోహన్, కోట శ్రీనివాసరావు వ్యక్తం చేయగా, శర్వానంద్ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు వారి ప్రాణాల కోసమేనని గుర్తుచేశారు. డీజీపీ రోడ్డు ప్రమాదాలపై రూపొందించిన అవగాహన దృశ్యాలను ఆవిష్కరించగా, కార్యక్రమానికి యాంకర్ సుమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిని స్మరిస్తూ కార్యక్రమంలో రెండు నిమిషాల మౌనం పాటించారు.

## ఘనంగా మోత్కూరు ఎంపీపిఎస్ పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా దోమ మండలం ఎంపిపిఎస్ మోత్కూరు పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, పాఠశాల నాయకులు వంటి బాధ్యతలు స్వీకరించి, పాఠశాల నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టారు. తరగతులు నిర్వహించడం, పాఠశాల శుభ్రత, నియమ నిబంధనలు పాటించడం వంటి విధులను వారు ఎంతో బాధ్యతతో నిర్వర్తించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్వయంక్రమశిక్షణ, నాయకత్వ గుణాలు, బాధ్యత భావం, జట్టు పని, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కే పాండు, ఏ ఏ పి సి చైర్‌పర్సన్ శ్రీమతి డీ. రేణుక, అలాగే పాఠశాల బృందం సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయుల ప్రసంగాలు నిర్వహించగా, బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వయంపాలన దినోత్సవం పిల్లలకు స్ఫూర్తిదాయకంగా, స్మరణీయంగా నిలిచింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు.

## ఎంఐఎం మద్దతుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం

**న్యూఢిల్లీ,నవంబర్14(జై భీమ్ న్యూస్) :**

ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్‌లో తాము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదని... స్వాతంత్య్రం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని విశ్లేషించుకుంటామని అన్నారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తామన్నారు. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని... దీనిపై తాము ఫిర్యాదు చేస్తామన్నారు.

## కరీంనగర్‌లో ముల్కనూర్ మహిళా సహకార డైరీ నూతన కార్యాలయం ప్రారంభం





**కరీంనగర్ (జై భీమ్ న్యూస్)**

కరీంనగర్ నగరంలోని స్థానిక బ్యాంక్ కాలనీ, ఈఎన్ గార్డెన్ సమీపంలో ముల్కనూర్ మహిళా సహకార డైరీ నూతన మార్కెటింగ్ ఆఫీస్ మరియు డైరీ పార్లర్ శుక్రవారం అధికారికంగా ప్రారంభమైంది. కొత్త కార్యాలయాన్ని డెయిరీ జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి మరియు చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ రుద్ర ప్రసాద్ లు లాంఛనంగా ఆవిష్కరించారు. అధికారులు మాట్లాడుతూ ముల్కనూర్ డైరీ పాలు మరియు పాల పదార్థాలను కరీంనగర్ పట్టణ ప్రజలకు నాణ్యంగా, అందుబాటు ధరల్లో, మరింత చేరువగా అందించేందుకు ఈ కేంద్రం ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది అశోక్, శ్రీనివాస్, నవీన్, సురేందర్ రెడ్డి, దేవేందర్, వినోద్, రాజయ్య, లచ్చయ్య, సత్యనారాయణతో పాటు ముల్కనూర్ డైరీ కరీంనగర్ ఏజెంట్లు పాల్గొన్నారు. ?

## విద్యార్థినులతో అసభ్య ప్రవర్తన

**ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు**

**మహబూబాబాద్, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్)**

విద్యార్థినులను మార్గనిర్దేశం చేసి రక్షించాల్సిన బాధ్యత ఉన్న ఓ ఉపాధ్యాయుడు అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డాడనే ఆరోపణలతో మహబూబాబాద్‌లో తీవ్ర కలకలం రేగింది. పట్టణంలోని కంకరబోర్డు ప్రాంతంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న ఇనుగుర్తి రవి గత పది రోజులుగా విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని వెల్లడైంది. భయంతో ఇంతకాలం మౌనంగా ఉన్న ఒక విద్యార్థిని ఈరోజు విషయం తల్లికి తెలియజేయగా, వివరాలు సేకరించిన ఆమెఉపాధ్యాయుడు పలువురు విద్యార్థినులతో ఇదే తరహా ప్రవర్తన చేసినట్టు తెలుసుకొనిపోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడు ఇనుగుర్తి రవిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు మహబూబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

## 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

### శాఖల వారీగా పాల పాలసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

### ఏర్పాట్లు, పాలసీ రూపకల్పనపై రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,నవంబర్14(జై భీమ్ న్యూస్):**

డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు అంశాల మీద చర్చించారు. సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది. శాఖల వారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం

**బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం**
**దేశం పట్ల ఆ పార్టీకి విజన్ లేదు**
**విధ్వంస రాజకీయాలను నమ్ముకున్న కాంగ్రెస్**
**ఓట్ చోరీ పేరుతో ఎన్నికల సంఘంపై ఫిర్యాదులు**
**బీహార్ తరవాత ఇప్పుడు తమ దృష్టి ఇక బెంగాల్‌పైనే**
**బిజెపి కార్యక్రమంలో విజయోత్సాహంలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,నవంబర్14(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం ఉందని ప్రధానమంత్రి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ భాగస్వామ్యులు ఈ విషయాన్ని గ్రహించాలని హెచ్చరించారు. బిహార్‌లో ఎన్డీయే మూడింట రెండు వంతులకు పైగా సీట్లు గెలుచుకుని రికార్డు స్థాయి విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో ప్రధాని శుక్రవారం సాయంత్రం మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌ను తప్పుపడుతోందని, తప్పుడు ఫిర్యాదులు చేస్తోందని, ఓట్ చోరీ వంటి నిరాధార అంశాలను లేవనెత్తుతూ ప్రజలను కులం, మతం పేరుతో విభజిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి దేశం పట్ల సానుకూల విజన్ లేదన్నారు. అదొక ముస్లింలీగ్ మావోయిస్ట్ కాంగ్రెస్ (ఎంఎంసీ)లా మారిందని చెప్పారు. కాంగ్రెస్ ఎజెండా మొత్తం ఈ అంశంపైనే నడుస్తోందని అన్నారు. ఈ కారణంగానే కాంగ్రెస్‌లో ఒక కొత్త బ్రాంచ్ ఆవిర్భవించబోతోందని, అది కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్ కంటే కూడా దారుణంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్‌పై ఆ పార్టీ మిత్రులు, మద్దతుదారుల్లో కూడా ఆలోచన మొదలైందని, కాంగ్రెస్ తనకు తాను మునగడంతో పాటు తమందరినీ ముంచేస్తుందనే ఆందోళనలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. బిహార్ ప్రజలు ఎన్డీయేకు ప్రచండ విజయం అందించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఫిర్ ఏక్ బార్.. ఎన్డీయే సర్కార్ అంటూ నినదిస్తూ మరోసారి అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌కు నివాళులర్పించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో దిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ విజయం బిహార్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు తమలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. కొన్ని పార్టీలు 'ముస్లిం-యాదవ్-' అనే బుజ్జగింపు సూత్రాన్ని రూపొందించినప్పటికీ.. తమ అపూర్వ విజయాన్ని మహిళలు, యువత అనే కొత్త 'ఎంవై ' కలయిక సుస్థిరం చేసిందన్నారు. బిహార్‌లో విజయం కోసం అద్భుతంగా కృషిచేసిన ఎన్డీయే నేతలు, సీఎం నీతీశ్ కుమార్ నాయకత్వాన్ని ప్రధాని అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. మరోసారి జంగల్ రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారు. బిహార్ అసెంబ్లీ విజయం.. భారత ప్రజాస్వామ్య విజయం. గతంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో మధ్యాహ్నం 3గంటల వరకే పోలింగ్ జరిగేది. ఈసారి ఎలాంటి ఘర్షణలు జరగకుండా జరిగాయి. గతంలో 1500 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరిగేది.. కానీ ఈసారి ఒక్క చోట కూడా ఆ అవసరం రాలేదు. గంగానది బిహార్ నుంచి బెంగాల్‌కు ప్రవహిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయానికి బిహార్ విజయం మార్గం సుగమం చేసింది. బెంగాల్ నుంచి జంగల్ రాజ్‌ను తొలగిస్తాం. బిహార్ తన యువతకు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు అందించడం ద్వారా ప్రపంచానికి తన శక్తిని నిరూపించుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్న జీవి ఆ పార్టీ మిత్ర పక్షాలను హెచ్చరించాను. కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల విజన్ లేదు. అదొక 'ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌లా మారింది. ఛఠ్ పూజ గొప్ప సంప్రదాయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఓటు వేయడం ద్వారా ప్రజాస్వామ్యం, ఎన్నికల కమిషన్‌పై విశ్వాసం ఉంచినందుకు ప్రజలకు అభినందనలు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి అపూర్వ విజయాన్ని అందిస్తూ ఇచ్చిన తమ తీర్పుతో 'జంగల్ రాజ్'కు బిహార్‌లో ప్రవేశం లేదనే బోర్డు పెట్టారన్నారు. హరియాణా, మహారాష్ట్ర, దిల్లీ.. ఇప్పుడు బిహార్ వంటి వరుస ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోదీపై అచంచలమైన విశ్వాసాన్ని చూపించారని ప్రశంసించారు. గతంలో చేసిన తప్పులను మళ్లీ చేయకూడదని ప్రజలు నిశ్చయించుకున్నారని.. అందుకే వరుస ఎన్నికల్లో భాజపాకు ఓటు వేస్తున్నారన్నారు. ఇండి కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ రాఘోపూర్ సీటులో భాజపా అభ్యర్థిపై కేవలం 14,532 ఓట్ల తేడాతోనే విజయం సాధించారన్నారు. డబుల్ ఇంజిన్ పాలన, సీఎం నీతీశ్ కుమార్ సుపరిపాలనకు అనుకూలంగా బిహార్ తీర్పు స్పష్టమైన సందేశమని పేర్కొన్నారు. విపక్షాలు విభజన, బుజ్జగింపు రాజకీయాలకు ప్రయత్నించినా.. ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. అన్ని వర్గాల ప్రజలూ ఎన్డీయేకు ఓటేశారని.. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తమకు ఓటు వేసినట్లు తెలిపారు. విపక్షాలు బిహార్ ప్రజలను, ఛఠ్ సంప్రదాయాన్ని అవమానించాయని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ సభలో మోదీని నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సభలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.



# బీహార్‌లో ఎన్‌డిఎ సునామీ

**202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ కూటమి**
**ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్**
**ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ**
**కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**

**పాట్నా,నవంబర్14(జై భీమ్ న్యూస్):**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగట్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఏన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఎ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. ÷ఖహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

**సిఎస్‌తో ఎడిబి ప్రతినిధుల చర్చలు**

**హైదరాబాద్,నవంబర్14(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మూసి నది సుందరీకరణ, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స లో సివరేజ్ ప్లాంట్ ల నిర్మాణం. రోడ్ల విస్తరణ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టి.ఎస్.ఆర్.టి.సి, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి లలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ వివరాలు, ఆర్థిక పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పరస్పర సహకారంతో నిర్దేశిరచిన ప్రాజేక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని దేశంలో ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్ గా ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టిజిఐఐసి డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీహార్..రేపు బెంగాల్

**బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు**
**జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎఐఎం మాత్రమే**
**మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి**

**హైదరాబాద్,నవంబర్14(జై భీమ్ న్యూస్):**



నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జి ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు. తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత ఎవరు అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన హితవు పలికారు.

# స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

**అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు**

**హైదరాబాద్,నవంబర్14(జై భీమ్ న్యూస్):**

పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని పిటిషనర్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అలాగే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిటిషనర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, డాక్టర్ సంజయ్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం విచారించనున్నారు. తెల్లం వెంకట్రావుకు పిటిషనర్‌గా ఎమ్మెల్యే కేపీ వివేక్ ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే సంజయ్‌కి పిటిషనర్‌గా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఉన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను పిటిషనర్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేయనున్నారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన ప్రారంభమైంది. ఇది రేపు సైతం కొనసాగుతుంది. ఈ విచారణ స్పీకర్ సమక్షంలో జరుగుతోంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జగదీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ అనర్హత పిటిషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. గతంలో పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయిన అనంతరం ఈ విచారణ వాయిదా పడింది. వాస్తవానికి నవంబర్ 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న పోచారం, అరికెపూడిని పిటిషనర్ల తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సి ఉంది. కానీ స్పీకర్ ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల కారణంగా ఈ విచారణ వాయిదా పడింది. దీంతో తిరిగి నవంబర్ 14,15 తేదీల్లో విచారణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఆవరణలో సందర్శకులు, మీడియాపై ఆంక్షలు విధించారు. ఇక ఇద్దరు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లకు సంబంధించిన ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# పుట్టపర్తిలో భారీ భద్రత

**ప్రధాని, రాష్ట్రపతి రాకతో పటిష్ట బందోబస్తు**

**పుట్టపర్తి,నవంబర్14(జై భీమ్ న్యూస్) :**

పోలీసు పహారాలో పుట్టపర్తి కొనసాగుతోంది. సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలకు దేశంలోని ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈనెల 19న భారత ప్రధాని నరేంద్రమోదీ, 22, 23 తేదీల్లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పుట్టపర్తికి రానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్పీ సతీష్ కుమార్ పర్యవేక్షణలో వారం రోజులుగా పట్టణంలో అణువణువు తనిఖీ చేస్తున్నారు. అత్యాధునిక కెమెరాలు, డ్రోన్లు, నైట్ విజన్ పరికరాలతో ద్వారా రాత్రిపూట నిఘా కొనసాగుతోంది. పట్టణంలోని ప్రధాన రహదారులు, ప్రవేశద్వారాలు, విమానాశ్రయం, హెలీప్యాడ్, ప్రశాంతినిలయం, సాయికుల్వంత్ సభామండపం, హిల్‌వ్యూ స్టేడియం ప్రాంతాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రేహౌండ్స్, స్పెషల్‌పార్టీ పోలీసులు, బాంబ్‌స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, సాయుధబలగాలతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పట్టణంలోకి వచ్చే వాహనాలపై చెకింగ్ పాయింట్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రధాన వీధులు, వీఐపీ మార్గాలపై పోలీసులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గురువారం మాట్లాడుతూ వీవీఐపీల భద్రతను దృష్టిలో ఉంచుకుని పటిష్ట బందోబస్తు చర్యలను చేపడుతున్నామన్నారు. సత్యసాయి జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ బాలల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో శాంతి కపోతం ఎగురవేత





**బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

నేటి బాలలే దేశ భవిష్యత్ అని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు, 14 నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్, ఎఫ్.ఎం.ఎం., ఎస్.ఎస్.ఎస్, డాన్ బాస్కో నవజీవన్ సమన్వయంతో కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బాల్యం అందమైనదని ఆ అనుభూతిని ప్రతి బాలుడికి బాలికకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికిపై ఉన్నదని, బాల్యదశ నుండే సత్ ప్రవర్తన, మానవతా విలువలు పెంపొందించి సన్మార్గంలో నడిపిస్తే బాలల దేశ భవిష్యత్ కు పునాది పడుతుందని అన్నారు. బాలల హక్కులకు భంగం కలుగకుండా, లింగ వివక్షత లేకుండా చూడాల్సిన అవసరం ప్రతి వ్యక్తిపై, కుటుంబం వ్యవస్థపై ఆధారపడి ఉందని, ఆ దిశగా కృషి చేస్తే నేటి బాలలను రేపటి ఆదర్శ సమాజ నిర్మాతలుగ తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ హనుమకొండ ప్రాజెక్ట్ పరిధి అంగన్వాడీ ప్రీ స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాన్ని చూసి పిల్లలను అభినందించి వారికి బహుమతులు ప్రదానోత్సవం చేసి, శాంతి కపోతం, బెలూన్లు ఎగురవేసారు. జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి మాట్లాడుతూ 14 నవంబర్ నుండి 20 వరకు వారాంతపు కార్యక్రమాలు, బాలల సంరక్షణ కేంద్ర బాల బాలికలకు చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వం, సింగింగ్, డాన్సింగ్ లాంటి పోటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ సందసాని రాజేంద్ర ప్రసాద్, మాజీ ఛైర్పర్సన్ అనితా రెడ్డి, సి.డి.పి.వో ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్. అవంతి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ ఇక్తెదార్ అహ్మద్, డెమో అశోక్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఎఫ్.ఎం.ఎం, ఎస్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్ ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, డాన్ బాస్కో నవజీవన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. సంతోష్ కుమార్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం మౌనిక, శ్రీనివాసులు, సునిత, చైతన్య, సుజాత, విజయ్ కుమార్, సీత, శివ ప్రసాద్, చైల్డ్ లైన్ రజిత, హరీష్, రమేష్, సఖి వన్ స్టాప్ సెంటర్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం.లు ట్రైనీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం






**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు బాలల దినోత్సవం హన్మకొండలోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమములో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఎ.సి.పి నర్సింగరావు, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఇద్దరు అతిథులు మాట్లాడుతూ కల్మషం ఎరుగని మానసిక దివ్యాంగుల మధ్య బాలల దినోత్సవంలో పాల్గొనడం సంతోషముగా ఉందని అన్నారు, బాలల హక్కులను కాపాడటం అందరి బాధ్యత అని మానసిక దివ్యాంగుల పిల్లలకు అందరి పిల్లలకు ఉన్న హక్కులు వర్తిస్తాయని అన్నారు. దేశ భవిష్యత్తు అయిన చిన్నారులకు అందమైన బాల్యాన్ని బహుమతిగా అందించాలని అన్నారు, పిల్లలు మన ఇంటికి, సమాజానికి, దేశానికి వెలుగు అన్నారు ప్రతి పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా, ధైర్యంగా ఎదగాలని, మంచి విద్య, మంచి విలువలు, మంచి అవకాశాలు అందాలని అన్నారు, పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడంలో ప్రతి పెద్దవారూ ముందుకు రావాలి. మన భారతదేశం పిల్లలు నైతికత, విజ్ఞానం, కరుణ, ధైర్యం కలగలిసిన అద్భుత వ్యక్తులుగా ఎదగాలని అన్నారు, ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకి సమయాన్ని కేటాయించాలని, పిల్లలు స్వేచ్ఛగా తమ భావాలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలని డాక్టర్ అనితా రెడ్డి, ఎ.సి.పి నర్సింగరావు అన్నారు, అనంతరం పిల్లలు డాన్సులు, పాటలతో అలరించారు, ఈ కార్యక్రమంలో ఎ.సి.పి నర్సింగరావు, డాక్టర్ అనితా రెడ్డి, సుచరిత, రాజేందర్ రెడ్డి వసుధ, హరిత, భార్గవి పాల్గొన్నారు.

## డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న పోలీస్ పి. ఆర్. ఓ





**జై భీమ్ న్యూస్ (వరంగల్ పోలీస్ కమీషనరేట్)**

తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి.ఆర్.ఓ లకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పి.ఆర్.ఓ శిక్షణ శిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణను అభినందిస్తూ రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.జీ యం. రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ విభాగంలో 60 పోస్టులు -నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్,నవంబర్14(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలో 60 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయింది. సైంటిఫిక్ ఆఫీసర్స్, సైంటిఫిక్ అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 27 నుంచి డిసెంబరు 15 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో చూడాలని అధికారులు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా





**జై భీమ్ న్యూస్ (వరంగల్ జిల్లా/ రాయపర్తి/ పర్వతగిరి)**

వర్ధన్నపేట మండల కేంద్రంలోని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యసారదా శుక్రవారం ప్రారంభించారు.రాయపర్తి మండల కేంద్రంలో ఐ.కె.పి, పి.ఎ.సి.ఎస్, పెరికేడు గ్రామంలో ఐ.కె.పి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని. అదేవిధంగా పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో, రావూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రావూరు కొనుగోలు కేంద్రం అనుకూలంగా లేనట్టు గమనించిన కలెక్టర్ వెంటనే ఈ కేంద్రాన్ని వేరే ప్రదేశంలోకి మార్చాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ లో నమోదు చేసి వెంటనే లారీల ద్వారా మిల్లులకి తరలించాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు.తేమా శాతం చెక్ చేయాలని,ప్రతిరోజు సంబంధిత అధికారులు, మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ, గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు చొప్పున మద్దతు ధర చెల్లించడంతోపాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీ.ఈ.వో, ఇంచార్జ్ డి.ఆర్డి.ఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సివిల్ సప్లై డి.ఎం సంధ్యారాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు కేంద్రాల నిర్వహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు కృషి

**అదనపు డీ.సీ.పీ.(సి.ఏ.ఆర్) శ్రీనివాస్**




**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ స్వచ్ఛంద సంస్థల బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు అదనపు డీ.సీ.పీ (సి.ఏ.ఆర్) శ్రీనివాస్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్,ఎఫ్.ఎం.ఎం. ఎస్.ఎస్.ఎస్, డాన్ బాస్కో నవజీవన్ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో వాకథాన్ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అదనపు డీ.సీ.పీ(సి.ఏ.ఆర్) శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ కోసం జిల్లాలో వివిధ మాధ్యమాల ద్వారా బాల్య వివాహ నివారణ, బాలల అక్రమ రవాణా,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ముఖ్యంగా ఆన్లైన్ లైంగిక వేధింపులకు గురికాకుండా అప్రమత్త చర్యలు చేపడుతున్నట్లు తెలియచేశారు. సైబర్ క్రైమ్ ఏ.సి.పి గిరికుమార్ మాట్లాడుతూ బాలల సంరక్షణకు ప్రతి ఒక్కరు విధిగా కృషి చేయాలని ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జే.జయంతి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బాలల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, సందసాని రాజేంద్ర ప్రసాద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ ఛైర్పర్సన్ అనితా రెడ్డి, సి.డి.పి.వో విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్.అవంతి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె.శ్యామ్ సుందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, డెమో.అశోక్ రెడ్డి, ఎఫ్.ఎం.ఎం.ఎస్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర.శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల.కరుణ,డాన్ బాస్కో నవజీవన్ స్వచ్ఛంద సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పి.సంతోష్, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర. అశోక్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్. భాస్కర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. మౌనిక, శ్రీనివాసులు సునిత చైతన్య సుజాత విజయ్ రజిత,ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ట్రైనీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ కోర్సుల ఫలితాలు విడుదల

**హైదరాబాద్,నవంబర్14(జై భీమ్ న్యూస్):**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్) రెండో సెమిస్టర్, దూరవిద్య ద్వారా అందించే అడ్వాన్స్‌డ్ డిఎ÷-లొమా కోర్సుల పరీక్షా ఫలితాలతో పాటు బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మొదటి సెమిస్టర్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# పర్యావరణ సందేశం కలివివనం పోస్టర్ రిలీజ్






### సుజాత పాఠశాలలో సేవా కార్యక్రమం

**హసన్ పర్తి, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం రెండు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పాఠశాల వ్యవస్థాపకురాలు ఆకుతోట ఊర్మిళ మూడో వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం చేపట్టగా, అదే వేదికపై పర్యావరణ ఆధారిత చిత్రం కలివివనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. వ్యవస్థాపకురాలు ఊర్మిళ స్మరణార్థం 500 మంది విద్యార్థులకు 500 ఎగ్జామ్ ప్యాడ్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ గారు ఆమె సేవా భావాన్ని స్మరించారు. తర్వాత జరిగిన కలివివనం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, నేతాజీ శిశుమందిర్ కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కార్యదర్శి శ్యాంసుందర్, సభ్యులు రవిబాబు, చిత్ర దర్శకుడు రాజ్ నరేందర్, బాలనటులు, సినిమా యూనిట్ సభ్యులు హాజరయ్యారు. సినీ దర్శకులు రాజ్ నరేందర్ మాట్లాడుతూ – సుజాత విద్యా నికేతన్ పర్యావరణ పరిరక్షణలో చేస్తున్న కృషి ప్రశంసనీయం అని, భవిష్యత్ తరాలకు ప్రకృతి సంరక్షణ సందేశాన్ని అందించాలనే లక్ష్యంతో 'కలివివనం' చిత్రాన్ని రూపొందించామని, సినిమా ఈ నెల 21న విడుదల కానున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ ఎ పర్యావరణంపై సినిమా తీయడం సమాజానికి ఎంతో అవసరం. అడవుల నాశనం మానవ మనుగడను ప్రమాదంలోకి నెడుతోందని, సినిమా విజయానికి సహకరిస్తామని తెలిపారు. వైల్డ్ లైఫ్ సొసైటీ కార్యదర్శి శ్యాంసుందర్ – పర్యావరణ అంశంపై సినిమా తీయడం గొప్ప సాహసం. దర్శకుడు రాజ్ నరేందర్ అభినందనీయులని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ మాట్లాడుతూ ఎ బాలల దినోత్సవం రోజున దర్శకుడు, బాల నటులు, సినిమా యూనిట్ పాఠశాలకు రావడం విశేషమని, సినిమా విజయానికి పాఠశాల తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. తరువాత ముఖ్య అతిథులు, చిత్ర బృందం కలిసి కలివివనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారా యణ, ఉపాధ్యాయులు నాగరాజు, వెంకట్, వెంకటేశ్వర్లు, అచ్యుత్, ప్రవీణ్, రాధాకుమారి, సబిహా బేగం, అరుణ, సుచిత్ర, సంధ్య, సరిత, లావణ్య, మౌనిక, ప్రవళిక, గీత, సుధారాణి, దేవిక, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటేషన్‌లో అవకతవకలు

### ప్రభుత్వ జీవోలకు వ్యతిరేకంగా వ్యవహరించిన డిటిడిఓలను సస్పెండ్ చేయాలని డిమాండ్

**హన్మకొండ జిల్లా, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్)**

స్టేషన్ ఘనపూర్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ల విషయంలో ప్రభుత్వ నిబంధనలను, జీవోలను బహిరంగంగా లెక్కచేయకుండా అవకతవకలకు పాల్పడుతున్న హనుమకొండ, జనగాం జిల్లాల డిటిడిఓలపై తక్షణమే విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ ఆశ్రమ బాలికల మరియు బాలుర పాఠశాలల్లో ఉపాధ్యాయుల తీవ్ర కొరతపై హెచ్‌ఎంలను కలిసి వివరాలు తెలుసుకున్న అనంతరం పాఠశాల గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూయాదాద్రి జోన్ కాళేశ్వరం జోన్‌ల మధ్య ఉపాధ్యాయులకు ఇళ్ల సమీపంలోని పాఠశాలల్లో డిప్యూటేషన్ ఇచ్చినప్పటికీ, డిప్యూటేషన్ ఇచ్చినట్లే లేను అనే తప్పుడు సమాచారాన్ని అధికారులు పైస్థాయికి పంపుతున్నారని ఆరోపించారు. జనగాం జిల్లాలో గిరిజన పాఠశాలలు పూర్తి సిబ్బందితో ఉన్నాయనే తప్పుదోవ పట్టించే నివేదికలు ఇచ్చి, పని చేస్తున్న ఉపాధ్యాయులను హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాలకు పంపిస్తున్నారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్, నర్మేట పాఠశాలలో పనిచేస్తున్న పీజీ హెచ్‌ఎంలు, పీడీలను హనుమకొండకు డిప్యూటేషన్ చేసిన దాఖలాలు ఉన్నాయని, కాళేశ్వరం జోన్ జులైవాడ బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలను యాదాద్రి జోన్ స్టేషన్ ఘనపూర్ ఆశ్రమ పాఠశాలకు బదిలీ చేయడం పూర్తిగా నిబంధనల విరుద్ధమని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్‌లో పనిచేస్తున్న ఎస్జీటీలను కూడా ఇతర పాఠశాలలకు బలవంతంగా డిప్యూటేషన్ పేరుతో పంపుతున్నారని వెల్లడించారు. జనగాం జిల్లా గిరిజన పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు లేకుండా చేయడం వల్ల గిరిజన పిల్లల విద్య తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. హనుమకొండ, జనగాం జిల్లా అధికారులు తప్పుడు నివేదికలు అందజేయడంతో ఆరేపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలకు కూడా నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్ ఆదేశాలు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటేషన్‌లలో జరిగుతున్న అవకతవకలపై గిరిజన శాఖ కమిషనర్‌కి ఫిర్యాదు చేస్తామని, సంబంధిత డిటిడిఓలపై తక్షణమే శాస్తి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ ముగించారు.



# ప్రశ్నించే సంస్కృతినే మన గ్రంథాలు నేర్పాయని, ప్రజాస్వామ్య సుస్థిరతకు పత్రికలు ప్రధాన సాధనాలు





### ఎడిటర్ ఏ. కృష్ణ రావు

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో, వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన 14వ తేదీ ఉదయం నిర్వహించిన "జనధర్ముడు ఎం.ఎస్. ఆచార్య 7వ స్మారక ఉపన్యాసం"లో న్యూ ఢిల్లీ ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ. కృష్ణారావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. "షిఫ్టింగ్ స్టాండర్డ్స్ ఇన్ జర్నలిజం అండ్ లిటరేచర్" అనే అంశంపై మాట్లాడుతూ "వార్తకు రంగు, రుచి, వాసన కాదు, వాస్తవికత ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుకు జర్నలిజం ప్రధాన ఆసక్తిగా ఉండాలనీ, సమాజంపై అవగాహనతో పాటు భాషపై పట్టు తప్పనిసరిగా అవసరమని పేర్కొన్నారు. తెలుగు జర్నలిజంలో ఎం.ఎస్. ఆచార్య సేవలు మరువలేనివని కొనియాడారు. సమాజ స్పందనతో రాసే రచనే సాహిత్యమని, అనేక మంది జర్నలిస్టులను తీర్చిదిద్దిన ఘనత జనధర్మ, వరంగల్ వాణి పత్రికలకు దక్కుతుందని అన్నారు. భారతీయ ఇతిహాసాలు కేవలం మత గ్రంథాలు మాత్రమే కాక, మన సంస్కృతిలో కలిసిపోయిన విలువలని గుర్తుచేశారు. స్వాతంత్ర్యోద్యమం, నిజాం వ్యతిరేక పోరాటంలో కాకతీయ యూనివర్సిటీ, కే.ఎం.సి., ఆర్.ఈ.సి, రైల్వే కోచ్ ఫ్యాక్టరీల సాధనలో ఆచార్య, పత్రికలు ప్రముఖ పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ప్రశ్నించే సంస్కృతినే మన గ్రంథాలు నేర్పాయని, ప్రజాస్వామ్య సుస్థిరతకు పత్రికలు ప్రధాన సాధనాలని అన్నారు. జర్నలిస్టు తటస్థతతో వ్యవహరించాలి అని సలహా ఇచ్చారు. సోషల్ మీడియా ప్రభావంతో సత్యం–అసత్యం తేడా మసకబారిందని, అసత్య ప్రచారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మతాన్ని, దేవుణ్ణి దుర్వినియోగం చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. నేటి యువతరం వ్యవస్థలోని దుర్మార్గం, వివక్షను ప్రశ్నించే చైతన్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో విఘ్నాలను అధిగమించి చూపిన మార్గమే నేటికీ మార్గదర్శకమని గుర్తుచేశారు. సభకు అధ్యక్షత వహించిన వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూకష్టకాలంలోనూ జర్నలిజం బాధ్యతలను నిర్వర్తించిన గొప్ప వ్యక్తి ఎం.ఎస్. ఆచార్య అని పేర్కొన్నారు. మంచి జర్నలిజం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందన్నా, కొంతమంది జర్నలిజం పేరిట చేస్తున్న బ్లాక్‌మెయిల్, దోపిడీ యువత పై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ప్రధాన వక్త ఎ. కృష్ణారావును సభకు పరిచయం చేశారు. విశ్రాంత ఇంగ్లీషు విభాగ ఆచార్య ఎం. రాజగోపాల చారి ఎం.ఎస్. ఆచార్య ఎండోమెంట్ ట్రస్ట్ వివరాలు తెలియజేశారు. పూర్వ సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఆచార్య ఎం. శ్రీధరాచార్యులు ఎం.ఎస్. ఆచార్య ఫౌండేషన్ కార్యకలాపాలను వివరించారు. కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు హాజరయ్యారు. ప్రారంభంలో ఎం.ఎస్. ఆచార్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్.పృథ్వీరాజు సమన్వయకర్తగా వ్యవహరించారు. అనంతరం ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ. కృష్ణారావును శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.

# బీఆర్ఎస్‌కు చెంపపెట్టు

### జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ భారీ మెజారిటీ
### 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్



**హసన్‌పర్తి, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడంతో, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఘనంగా గెలుపు సంబరాలు జరుపుకున్నారు. 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ మాట్లాడుతూ ఎ జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన తీర్పు రాష్ట్ర రాజకీయాలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దశాబ్ద కాలంలో రాష్ట్రాన్ని అనేక విధాల దోచుకున్నప్పటికీ, ఎన్నికల్లో గెలవాలనే తాపత్రయంలో చివరి నిమిషంలో నవీన్ యాదవ్ కుటుంబాన్ని రౌడీలు, గుండాలు అంటూ నిందించిన తీరును ప్రజలు ఖండించారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరు రౌడీలో, ఎవరు గుండాలో స్పష్టంగా తీర్పు చెప్పేశారు అని కిరణ్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు 20 రోజుల పాటు కష్టపడి పనిచేయడం వల్లనే ఈ భారీ గెలుపు సాధ్యమైందని తెలిపారు. ఇది కేవలం నవీన్ యాదవ్ విజయం కాదు.. ప్రజల విజయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనపర్తి కిరణ్, మాజీ చైర్మన్ జన్ను రవీందర్, ఎర్రగట్టుగుట్ట చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, మాజీ జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పుల్ల రవి, వేల్పుల సంపత్ యాదవ్, కోడెల మురళి, సాయిని రామరాజు, అనుష, శీలం రమేష్, బిగుళ్ల సురేష్, బోయిని శశికాంత్, పెద్దమ్మ సురేష్, సతీష్, వల్లాల గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దూర విద్య వార్షిక పరీక్షల ఫలితాలు విడుదల



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య విభాగం ద్వారా ఆగస్ట్ నెలలో నిర్వహించిన డిగ్రీ వార్షిక పరీక్షల ఫలితాలను వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో కలిసి విడుదల చేసినట్లు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. ఫలితాల వివరాలు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో www.kakatiya.ac.inలో లభ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూర విద్య సంచాలకులు ఆచార్య బి. సురేష్ లాల్, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం. తిరుమల దేవి, డాక్టర్ జి. పద్మజ, డాక్టర్ అసిం ఇక్బాల్ పాల్గొన్నారు.

# ఆదిత్య డీజీ పాఠశాలలో బాలల దినోత్సవం

### పిల్లల చిరునవ్వులు - వేడుకలకు ఆకర్షణ
### కరస్పాండెంట్ కట్కూరి రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ రజిత రాణి

**హసన్‌పర్తి, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్)**



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిత్య డీజీ పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల అమాయకత్వం, చిలిపితనం, సృజనాత్మకతను ప్రతిబింబించే విలువైన సందేశాలు, కవితా వచనాలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చదివి పిల్లలను ప్రోత్సహించారు. ఇంట్లో ఎన్నో నవ్వులు, రంగుల్లో మెరిసే చిన్నారులను "పిల్లలం మాకు సాటి మేమే" అంటూ ప్రత్యేకంగా చదివిన కవిత ఆహ్వానితుల ప్రశంసలు అందుకుంది. పుట్టుకలోని పవిత్రత, అమాయక హాస్యం, ఆటపాటల చలనం, ప్రకృతితో సహజంగా కలిసిపోయే స్వభావాన్ని ఆ కవిత హృదయానికి హత్తుకునేలా ప్రతిబింబించింది. పసిడి నవ్వుల మొగ్గలైన పిల్లలు ఇంటికి ఆనందం, సమాజానికి వెలుగని పేర్కొంటూ పున్నమి చంద్రుడి మోము, చిన్న కృష్ణుని చిలిపితనం, పక్షుల విహార రూపకాలతో వారి నియామకత్వాన్ని వర్ణించారు. ఆటపాటలే ఆనందం, తల్లిదండ్రులే ఆదారం, ఏకాగ్రతే దారి, విజయం వైపు పరిగెత్తించే ధైర్యమే చిన్నారుల నిజమైన లక్షణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పిల్లల ఊహాశక్తి, ఉత్సాహం, తియ్యటి చిరునవ్వులు ప్రపంచాన్ని మరింత అందంగా మార్చుతాయని వారు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, లక్ష్యసాధన గుణాలను పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు –ఉపాధ్యాయినులు జ్యోతి, రమ్య, లావణ్య, కవిత, వసుమతి, రాధ, నీలిమ, జ్ఞానేశ్వర్, సాయి కరుణ తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి





**ప్రతిరోజు తమ పిల్లల కోసం కనీసం 15 నిమిషాలు కేటాయించి వారితో మాట్లాడాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జులైవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్**

**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జులైవాడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం, పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం బాగున్నాయని అన్నారు. పిల్లలు బాగా చదువుతున్నారని, పాఠశాల వాతావరణం బాగుందన్నారు. పాఠశాలల్లో పీఈటీ లేరని, మిగతా అన్ని సౌకర్యాలు బాగున్నాయని సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల అటెండెన్స్ శాతం తక్కువగా ఉండటానికి ఈ కారణం చేత ఉందని ఎంఈఓ ను అడిగి తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఇప్పుడు పాఠశాలలో 386 మంది విద్యార్థులు చదువుతుండగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి తక్కువమంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు హాజరుకావాలని సూచించారు. తమ పిల్లలు ఎలా చదువుతున్నారనేది తెలుసుకునేందుకు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులంతా ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారని, ఇంగ్లీష్ భాషలో మాట్లాడే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా రావాలన్నారు. పేరెంట్స్, పిల్లల మధ్య అంతరం కనిపిస్తుందని, దీంతో పిల్లలు ఒత్తిడికి లేదా చెడు అలవాట్లకు లోనవుతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజు తమ పిల్లలతో తల్లిదండ్రులు 15 నిమిషాలు మాట్లాడాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల మధ్య ఏర్పడిన అంతరాన్ని తల్లిదండ్రులే దూరం చేయాలన్నారు. పేరెంట్స్ పాత్రను ఎవరు పూడ్చ లేరని అన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా పేరెంట్స్ బాధ్యత ఎంతో ఉందన్నారు. పిల్లలతో కనీసం 15 నిమిషాలు కేటాయించి మాట్లాడటం ద్వారా వారిలో ఉన్న ఒత్తిడి ని తీసివేయవచ్చని, చెడు అలవాట్లకు లోను కాకుండా ముందుకు నడిపించవచ్చని తెలిపారు. వచ్చే పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి మళ్లీ వస్తానని, అప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. పాఠశాలలోని ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతితో పాటు తొమ్మిది, పదో తరగతు లను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గురించి తెలుసా అని అడిగారు. వచ్చే నెలలో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశానికి మీ తల్లిదండ్రులను తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజెప్పాలని సూచించారు. ఇంగ్లీషులో ఎంతమంది విద్యార్థులు మాట్లాడగలరని కలెక్టర్ అడిగారు. ఇంగ్లీషులో స్వీయ నేపథ్యం గురించి చెప్పాలని కలెక్టర్ విద్యార్థులను అడిగారు. వచ్చే నెలలో పాఠశాలను మళ్లీ సందర్శిస్తానని, ఆంగ్ల భాషలో పట్టు సాధించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. పదో తరగతి ని సందర్శించిన కలెక్టర్ అక్కడ జరుగుతున్న పాఠ్యాంశాన్ని తెలుసుకొని "ఎనీ బడి కెన్ టాక్ ఎబౌట్ ఈ-వేస్ట్ " అని విద్యార్థులను అడిగారు. అమ్మాయిలు కాన్ఫిడెంట్ గా చెప్పాలని సూచించారు. పాఠశాలలోనే ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. వంటగదిని పరిశీలించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని, ఇతర ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు.

**గుడ్ మార్నింగ్ మేడం.. హాయ్ మేడం అంటూ చిన్నారుల ఆత్మీయ పలకరింపు..**

జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనంతరం పాఠశాలలోని ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతులను కలెక్టర్ సందర్శించారు. ముందుగా ప్రీ ప్రైమరీ తరగతి గదికి వెళ్లిన జిల్లా కలెక్టర్ కు ఉపాధ్యాయురాలు, చిన్నారులు గుడ్ మార్నింగ్ మేడం అంటూ స్వాగతం పలికారు. చిన్నారులు హాయ్ మేడం అంటూ ఆత్మీయంగా పలకరించారు. చిన్నారులకు జిల్లా కలెక్టర్ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి తరగతి గదిలోని బోర్డు లో ఉన్న యానిమల్స్ బొమ్మలను చూపించి వాటి పేర్లను చెప్పగలరా అని అడిగారు. సాయి అనే విద్యార్థి బొమ్మల పేర్లను చెప్పాడు. అనంతరం ఒకటో తరగతిని సందర్శించి విద్యార్థులకు ఏ మాధ్యమంలో బోధిస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఎం.ఈ.ఓ నెహ్రూ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబరు 1800 425 3424 ఫోన్ నంబర్ 9154252936**

**వరంగల్, నవంబర్ 14(జై భీమ్ న్యూస్)**

వరి ధాన్యం కొనుగోలలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబరు 1800 425 3424 ఫోన్ నంబర్ 9154252936 ను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఎల్కతుర్తి పీహెచ్సీని పరిశీలించిన డీఎంహెచ్వో డాక్టర్ ఎ. ఎప్పయ్య

**రోగుల సమస్యలు ఓపికగా విని సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచనలు**





**ఎల్కతుర్తి, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ ఎ. ఎప్పయ్య శుక్రవారం ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్సీకి ఆరోగ్య సమస్యలతో వచ్చే ప్రతీ రోగికి ఓపికగా వినిపించి, అవసరమైన వైద్య సేవలను వేగంగా అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. సందర్శనలో భాగంగా అవుట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించిన డీఎంహెచ్వో, రోజువారీగా ఎంతమంది రోగులు వస్తున్నారు, ఏ విధమైన సమస్యలతో వస్తున్నారు అనే అంశాలను వైద్యాధికారుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం రేబిస్ వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించారు. నెలకు సగటున 25%-%30 మంది కుక్కకాటు, కోతికాటు బాధితులు పీహెచ్సీకి వస్తున్నారని వైద్యాధికారులు వివరించారు. ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న ఈ కేంద్రంలో వ్యాక్సిన్ల కోసం, ఇతర వైద్య సేవల కోసం వచ్చే వారందరికీ తక్షణ సేవలు అందేలా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని డీఎంహెచ్వో ఆదేశించారు. ఆసుపత్రి భవనం, పరిసరాలను పరిశీలించిన ఆయన, కాంటిజెంట్ వర్కర్‌కు శుభ్రతపై ప్రత్యేకంగా సూచిస్తూ మొక్కలు పెరగకుండా, నీరు నిల్వ లేకుండా, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పీహెచ్సీతో పాటు పల్లె దవాఖాన వైద్య సిబ్బందీ అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందించేలా సమన్వయం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తదార్ అహ్మద్, వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, డెమో వి. అశోక్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నారాయణదాసు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి/ఓఎస్ఎస్సి 2026 పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

**వరంగల్, నవంబర్ 14(జై భీమ్ న్యూస్)**

ఎస్ఎస్సి/ఓఎస్ఎస్సి 2026 పబ్లిక్ పరీక్షలకు సంబంధించి విద్యార్థులు చెల్లించవలసిన పరీక్ష ఫీజుల షెడ్యూల్‌ను వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ప్రకటించింది. బోర్డు ఆదేశాల మేరకు జిల్లాలోని పాఠశాలలలో చదువుతున్న రెగ్యులర్, ప్రైవేట్ అభ్యర్థులందరూ నిర్ణీత తేదీల్లో ఫీజులు చెల్లించాలని డీఈఓ స్పష్టం చేశారు. నోటిఫికేషన్ ప్రకారం రుసుము లేకుండా ఫీజులు చెల్లించే చివరి తేదీ నవంబర్ 20, 2025గా నిర్ణయించారు. లేట్ ఫీజుతో ఫీజులు చెల్లించదలచినవారికి మూడు విడతల్లో అవకాశం కల్పించారు. రూ.50 లేట్ ఫీజు తో నవంబర్ 29 వరకు, రూ.200 లేట్ ఫీజుతో డిసెంబర్ 12 వరకు, రూ.500 లేట్ ఫీజుతో డిసెంబర్ 29 వరకు ఫీజులు చెల్లించవచ్చు. చెల్లించిన ఫీజులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్దేశిత తేదీల్లో డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ (డీజీఈ)కి ఆన్‌లైన్ ద్వారా పంపాల్సి ఉంటుంది. అన్ని చెల్లింపులు తప్పనిసరిగా సైబర్ ట్రెజరీ ద్వారా మాత్రమే చేయాలని నోటీసులో పేర్కొన్నారు. ఫీజుల వివరాలుగా సాధారణ విద్యార్థులకు పరీక్ష రుసుము ?125, సెంటు ఖర్చు ?110, మేమోలు పొందడానికి ?125, వృత్తి విద్యలో చదువుతున్న విద్యార్థులకు అదనంగా ?60 చెల్లించాల్సి ఉంటుంది. అయితే మేధస్సు లోపం ఉన్న (ఫిహెచ్) అభ్యర్థులకు పరీక్ష రుసుము నుంచి మినహాయింపు ఇచ్చారు. పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఫీజుల నమోదు, పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని డీఈఓ సూచించారు.

## బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల వినతి పత్రం సమర్పణ



**వరంగల్, నవంబర్ 14(జై భీమ్ న్యూస్)**

బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ పూర్వ వరంగల్ జిల్లా ప్రతినిధులు శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మరియు రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యా విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకుడు డా. పోరిక రమేష్‌కు మానసిక వేధింపులు జరిగాయంటూ, ఈ విషయాన్ని వారు నేషనల్ ట్రైబల్ ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ట్రైబల్ ట్రిబ్యునల్ ఇప్పటికే విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు తాఖీదులు జారీ చేసి, 15 రోజుల్లో విచారణ కమిటీ ఏర్పాటు చేసి, నివేదిక పంపాలనే ఆదేశాలు జారీ చేసినట్లు ప్రతినిధులు తెలిపారు. అయితే ఇప్పటి వరకు విశ్వవిద్యాలయ అధికారులు ఎలాంటి కమిటీ ఏర్పాటు చేయకపోవడంతో అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. డా. పోరిక రమేష్‌కు న్యాయం చేయాలని, వెంటనే కమిటీ ఏర్పాటు చేసి నిజ నిర్ధారణ జరిపించాలని బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఎన్. నాయక్, పోరిక శామ్యూల్ నాయక్, నునావత్ జవహర్‌లాల్ నాయక్, పోరిక జవహర్‌లాల్ నాయక్, వాంకుడోత్ వీరన్న, వాంకోడోత్ అమృ నాయక్, భానోత్ అర్పిత, అనసూయ, భూక్యా శ్రవణ్ కుమార్, భూక్యా సిద్దు నాయక్, ఈర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబాల రామలక్ష్మణ కాలనీలో 7 అడుగుల కొండచిలువ కలకలం

**కమలాపూర్, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్):**



కమలాపూర్ మండలం అంబాల గ్రామం రామలక్ష్మణ కాలనీలో శుక్రవారం రాత్రి 6-7 అడుగుల పొడవు ఉన్న కొండచిలువ కనిపించడంతో గ్రామస్తులు భయభ్రాంతులయ్యారు. ప్రధాన రహదారిపై నెమ్మదిగా కదులుతున్న పామును చూసి మహిళలు, పిల్లలు ఇళ్లలోకి పరుగులు తీశారు. గత కొన్ని రోజులుగా అడవి జంతువుల సంచారం పెరిగిందని స్థానికులు తెలిపారు. అటవీశాఖ సిబ్బంది సమాచారం అందుకుని పామును సురక్షితంగా అడవి వైపు తరలించారు. "భయపడకండి, కొండచిలువ సాధారణంగా దాడి చేయదు" అని అధికారులు స్పష్టం చేశారు. అడవికి సమీపంలో ఉండటంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## కేటీఆర్‌కు పింక్ చీర, మల్లెపువ్వులు పంపిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్

### జూబ్లీహిల్స్ విజయం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**హన్మకొండ, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్)**

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పింక్ చీర, మల్లెపువ్వులను బహుమతిగా పంపినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ ప్రకటించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన తోట పవన్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచార సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా చీర, మల్లెపువ్వులు పంపించామని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు అహంకారానికి గుణపాఠం చెప్పారని, ఈ విజయం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అంకితం చేస్తున్నట్టు పేర్కొన్నారు. అలాగే బాలల దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పిల్ల బచ్చా, ట్విట్టర్ టిల్లు కేటీఆర్‌కు శుభాకాంక్షలు పంపినట్టు పవన్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తడక సుమన్, సైండ్ల శ్రీకాంత్, తక్కెళ్లపల్లి మనోహర్, నాయకులు రాయికంటి రఘు, భూక్యా రామకృష్ణ, సయ్యద్ గౌస్ పాషా, యాసిన్, పిట్ట ప్రకాష్, ఓరుగంటి స్వామి, గుగులోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు కేవీకేలో అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్ర దినోత్సవం







**వరంగల్, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్) :**

పీవీ నరసింహారావు తెలంగాణా పశు వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), మామునూరు ఆధ్వర్యంలో, కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం (నాగపూర్) సహకారంతో అధిక సాంద్రత పత్తి సాగు (హెచ్‌డీపీ కాటన్)పై క్షేత్ర స్థాయి దినోత్సవం శుక్రవారం మామునూరు ప్రదర్శన క్షేత్రంలో జరిగింది. ముఖ్య అతిథి, కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీమతి ఎస్. బిందు మాధురి మాట్లాడుతూ, "అధిక సాంద్రత పద్ధతి ద్వారా కూలీల వ్యయం తగ్గడమే కాకుండా పంటకాలం కురుచుకొచ్చి అధిక దిగుబడి సాధ్యమవుతుంది. రైతులు ఆధునిక సాగు పద్ధతులు అవలంబించాలి" అని సూచించారు. సేద్య శాస్త్రవేత్త డా. చ. సౌమ్య యాజమాన్య పద్ధతులపై వివరాలు తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 625 ఎకరాల్లో ఈ పద్ధతి అమలవుతోందని పేర్కొన్నారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రాజు మాట్లాడుతూ, "అధిక సాంద్రతలో గులాబీ రంగు పురుగు (పింక్ బోల్‌వార్మ్) ప్రభావం తగ్గుతుంది. సమగ్ర సస్యరక్షణ (ఐపీఎం) పాటించాలి" అని సలహా ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి విజ్ఞాన్ మాట్లాడుతూ, "మారుతున్న వాతావరణంలో నూతన శాస్త్రీయ సాగు విధానాలు నేర్చుకోవాలి" అని పేర్కొన్నారు. రైతులు శాస్త్రవేత్తలకు ప్రశ్నలు అడిగితే సూచనలు అందాయి. అనంతరం ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించారు. దిగుబడి పెరుగుతుందని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డా. అరుణ జ్యోతి, డా. సాయికిరణ్, డా. గణేష్, యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష రెడ్డి, సాయి, రాశి విత్తన సంస్థ టెరిటరీ మేనేజర్ రాజిరెడ్డి, ఏషియన్ అగ్రిటెక్ సేల్స్ ఆఫీసర్ సాయి, అనేక మంది రైతులు పాల్గొన్నారు.

## కే.యూ ఐక్యూఏసీ నూతన సంచాలకుడిగా ఆచార్య ఎస్. నరసింహ చారి బాధ్యతలు స్వీకరణ



**కే.యూ క్యాంపస్, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్):**

కాకతీయ యూనివర్సిటీ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) నూతన సంచాలకుడిగా ఆచార్య ఎస్. నరసింహ చారి ప్రస్తుత సంచాలకురాలు ఆచార్య షమిత నుంచి బాధ్యతలు స్వీకరించారు. బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. "నీతి, నిజాయితీకి మారుపేరైన నరసింహ చారి ఆదర్శవంతమైన సేవలు అందిస్తారు. ఏ బాధ్యత ఇచ్చినా నిస్వార్థంగా కృషి చేసి విజయవంతం చేస్తారు" అని కొనియాడారు. నరసింహ చారి మాట్లాడుతూ, "కే.యూ ను మళ్లీ న్యాక్‌లో 'ఏ' గ్రేడ్ సాధించేలా కృషి చేస్తాను" అని తెలిపారు. ప్రముఖులు అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరణ

## హనుమకొండలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ఆందోళన: 12 డిమాండ్లతో నిరసన

**హనుమకొండ, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్):**

జిల్లా నేషనల్ హెల్త్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు బకాయి వేతనాలు, సేవా నిబంధనల పరిష్కారం కోసం శుక్రవారం హనుమకొండలో "మహా దర్బార్" పేరుతో ఆందోళన చేపట్టారు. పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

**ప్లకార్డులపై 12 ప్రధాన డిమాండ్లు పొందుపరచారు:**

ప్రతి నెల 15వ తేదీలోపు వేతనాలు చెల్లించాలి. సెప్టెంబర్, అక్టోబర్ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి. 180 రోజుల ప్రసూతి సెలవు పూర్తిగా పరిగణించాలి. తాత్కాలిక నియామకాలు రద్దు చేసి నియమిత నియామకాలు చేయాలి. సమాన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలి. పీఆర్సీ, ఇన్‌క్రిమెంట్లు, హెచ్‌ఆర్‌ఏ భత్యాలు అమలు చేయాలి. కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. ఎల్టీ నర్సింగ్ ఆఫీసర్, ఏఎన్‌ఎంల పెండింగ్ వేతనాలు, 30% వేతన పెంపు అమలు చేయాలి. "ఫీల్డ్‌లో నిరంతర సేవలందిస్తున్నా వేతనాలు ఆలస్యం, భత్యాలు రాకపోవడం కుటుంబాలను ఇబ్బంది పెడుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించాలి" అని ఉద్యోగులు పేర్కొన్నారు. వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు: నేటి బాలలే రేపటి భవిష్యత్

**హనుమకొండ, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్):**



బాల్యం భగవంతుడిచ్చిన అమూల్య వరం. అలాంటి బాలల కోసం హనుమకొండ స్నేహ నగర్ శ్రీ చైతన్య సీఓ ఐపీఎల్‌లో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో పిల్లలు ఆనందంగా గడిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ మాట్లాడుతూ, "బాలల దినోత్సవం వినోదం మాత్రమే కాదు. పిల్లల కలలు, ఆశలు, సామర్థ్యాలను గుర్తించి, వాటిని పెంపొందించడంలో పెద్దల పాత్ర కీలకం" అని చెప్పారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ప్రిన్సిపాల్ సురేఖ, ప్రైమరీ ప్రిన్సిపాల్ శృతి, కోఆర్డినేటర్ శివ కోటేశ్వర్, ఇన్‌చార్జిలు ఉదయ్, ఆనంద్, శ్రీకాంత్, రేణుక, అనూష, భారతి, ఉపాధ్యాయ బృందం పాల్గొని బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమంపై నిబద్ధత గుర్తు చేశారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ విజయంపై సీఎం రేవంత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు



**హైద్రాబాద్, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపులో కీలక పాత్ర పోషించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జవహర్ నగర్ బస్తీ 210-216 బూత్‌లలో గత ఎన్నికలతో పోలిస్తే అధిక మెజారిటీ సాధించడంలో తన వర్గం కృషిని వివరించగా, సీఎం రేవంత్ అభినందించారు. నవీన్ యాదవ్ భారీ మెజారిటీ గెలుపుపై పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం నవీన్ యాదవ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి కరుణ, వివేక్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పింగళి మహిళా కళాశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం



**హనుమకొండ, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్):**

పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. బి. చంద్రమౌళి అధ్యక్షతన, గ్రంథపాలకుడు డా. బి. యుగంధర్ ఆధ్వర్యంలో నిన్న (14-11-2024) కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి, ద్రవిడియన్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఎం. అంజయ్య మాట్లాడుతూ, "ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యతోపాటు ఉద్యోగ సాధన, వ్యక్తిత్వ వికాసం, అన్ని సబ్జెక్టులపై పరిపూర్ణ జ్ఞానం అవసరం. దీనికి పుస్తక పఠనం, దినపత్రికలు, మ్యాగజైన్లు, జర్నల్స్ నిత్యం చదవాలి" అని సూచించారు. విద్యార్థినులను ప్రోత్సహిస్తూ సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు ఉపయోగపడే విలువైన పుస్తకాలు, రిఫరెన్స్ గ్రంథాలు గ్రంథాలయానికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "ఘన చరిత్ర కలిగిన పింగళి మహిళా కళాశాల విద్యార్థినులు దేశవ్యాప్తంగా ఉన్నత ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. గ్రంథాలయ సమాచార వినియోగం దీనికి దోహదపడింది. ప్రతి విద్యార్థిని పుస్తక పఠనాన్ని అభిరుచిగా మార్చుకోవాలి" అని పేర్కొన్నారు. డా. బి. యుగంధర్ మాట్లాడుతూ, "పాఠ్య పుస్తకాలు, రిఫరెన్స్ బుక్స్, మ్యాగజైన్లు, దినపత్రికలతోపాటు ఈ-బుక్స్, ఈ-జర్నల్స్, ఇంటర్నెట్‌తో కూడిన డిజిటల్ గ్రంథాలయం అందుబాటులో ఉంది. వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పుస్తక ప్రదర్శనలు నిర్వహిస్తాం" అని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, సీనియర్ అధ్యాపకులు డా. రామకృష్ణారెడ్డి, డా. ఎస్. మధు, డా. జి. రాజు లక్ష్మీకాంతం, రత్నమాల, సునీత, మమత, రాజేశ్వరి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు సరికావు: వామపక్ష విద్యార్థి సంఘాలు



**హనుమకొండ, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రైవేటు స్కూల్స్, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘాలు హనుమకొండ కలెక్టరేట్ ముందు జరిగిన కార్యక్రమంలో విద్యార్థి సంఘాలపై చేసిన వ్యాఖ్యలు ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తాయని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఖండించింది. వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. నాయకులు మొగలి వెంకట్ రెడ్డి (పిడిఎస్‌యు), గడ్డం నాగార్జున (ఏఐఎండీఎస్), హకీం నవీద్ (ఏఐఎస్‌బి), భాష బోయిన సంతోష్ (ఏఐఎస్‌ఎఫ్), బి. నరసింహారావు (పిడిఎస్‌యు), మంద శ్రీకాంత్ (ఎస్‌ఎఫ్‌ఐ) మాట్లాడుతూ, "ఒకరిద్దరి చిన్న పొరపాటును అన్ని సంఘాలకు ఆపాదించడం తప్పు. విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తున్నాం. యాజమాన్యాలు 'మాకు సంబంధం లేదు' అనడం సిగ్గుచేటు. బిచ్చగాళ్లంటూ మాట్లాడటం పరిధి మీరింది. వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్ పరిణామాలకు మేం బాధ్యులం కాదు" అని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టాలిన్ (ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు), కళ్యాణ్, జస్వంత్, సాయికుమార్, ప్రశాంత్, రాహుల్ (ఏఐఎస్‌ఎఫ్), సిపతి వినయ్, రాచకొండ రంజిత్ (పిడిఎస్‌యు), ముషరఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**కే.యూ క్యాంపస్, నవంబర్ 14 (జై భీమ్ న్యూస్):**

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు (నవంబర్ 14-20, 2025) కాకతీయ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో ప్రారంభమయ్యాయి. లైబ్రరీ సైన్స్ పితామహుడు డా. ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అతిథి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ఆరంభమయ్యాయి. లైబ్రరీ ఇన్‌చార్జ్ ఇయాసాక్ ప్రభాకర్ అతిథులను ఆహ్వానించగా, ఇన్‌చార్జ్ డా. బి. రాధిక రాణి వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. వ్యాసరచన, పోటీలు, పుస్తక ప్రదర్శనలు, సెషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్య అతిథి, విద్యార్థి వ్యవహారాల డీన్ డా. మామిడాల ఇస్తారీ "రీడింగ్: ది హ్యాబిట్ థాట్ షేప్స్ మైండ్స్" అంశంపై సెషన్ ఇచ్చారు. "లైబ్రరీలు మెరుగైన పౌర సమాజ నిర్మాణానికి దోహదపడతాయి. పుస్తక పఠనం భాషా నైపుణ్యం, విషయ జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం మెరుగుపరుస్తుంది" అని వివరించారు. అన్ని విభాగాల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. లైబ్రరీ అసిస్టెంట్ టి. జావర్ ధన్యవాదాలు తెలిపారు. సిబ్బంది ఉప్పుల రాజు, టి. రమేష్, జి. శ్రీనివాస్, ఎన్. చంద్రమోహన్, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE




# రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.




## సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.




# నేడు రామోజీలో ఎస్ఎస్ఎంబీ29' మూవీ ఈవెంట్

**పాస్ ఉంటేనే రావాలన్న దర్శకుడు రాజమౌళి**

మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో భారీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతున్న 'ఎస్ఎస్ఎంబీ29' మూవీకి సంబంధించి శనివారం రామోజీ ఫల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి ప్రత్యేకంగా పాస్‌లు కూడా విడుదల చేశారు. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి ఏ సమాచారం లేకుండా పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా లుక్‌లతోపాటు సంచారి పాటను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్ సిటీ ఈ చిత్రానికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జియో హాట్‌స్టార్‌లో ఈ వేడుక స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈవెంట్‌ను వీక్షించడానికి వచ్చే అభిమానులు, ప్రేక్షకుల కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా పాస్‌లు సిద్ధం చేసింది. పాస్‌పోర్ట్ తరహాలో తీర్చిదిద్దిన ఈ పాస్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్‌కు సంబంధించి ఆయన పుట్టినరోజులు విడుదల చేసిన ప్రీలుక్‌లో ధరించిన త్రిశూలం బొమ్మతో ప్రింట్ చేసిన పాస్‌లో లోపల పేజీలో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్, రాజమౌళి ఫొటోలను, ఈవెంట్‌కు వచ్చేవారు పాటించాల్సిన సలహా, సూచనలు, రూట్ మ్యాప్ అందులో ఉంచారు. ప్రస్తుతం ఈ ఇన్విటేషన్ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది. అంతే కాదు ఈ కార్యక్రమానికి వచ్చే ప్రేక్షకులకు జాగ్రత్తలు చెబుతూ రాజమౌళి ఓ ప్రత్యేక వీడియో కూడా విడుదల చేశారు. ఆ ఈవెంట్‌కు పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తారని, పాస్ లేకుండా వచ్చి ఇంబ్బందులకు గురి కావొద్దని రాజమౌళి స్పష్టం చేశారు. ఈ ఇన్విటేషన్ చూసి రాజమౌళి ఆలోచనలు.. ప్లానింగ్ నెక్ట్స్ లెవల్ అంటూ, నీ ఇన్నోవేటివ్ థాట్స్ వర్త్ జక్కన్న వర్త్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న అంజలి

కలియుగ దైవం తిరుమల శ్రీవారిని నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వీరిద్దరూ కలిసి స్వామివారి దివ్య దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి పవిత్ర తీర్థం ప్రసాదాలు సమర్పించారు. 'గీతాంజలి', 'గీతాంజలి మళ్లీ వచ్చింది' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో నటి అంజలి, నటుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే.

